


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




సోమవారం 6 జూలై 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# విద్యాశాఖలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తాం





భానుపురి /సూర్యాపేట టౌన్

ఉపాధ్యాయులకు త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని ఉపాధ్యాయ ఎంఎల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తూము శ్రీనివాస్‌రావుఉద్యోగవిరమణసన్మానసభకు ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు. ఇటీవల ముఖ్య మంత్రి, అధికారులతో సర్వీస్ రూల్స్ విషయమై చర్చించామన్నారు, సర్వీస్ రూల్స్ లేకపోడంతో విద్యా శాఖలో పర్యవేక్షణ అధికా రుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీని ద్వారా విద్యా ప్రమాణాలు కుంటు పడుతు న్నాయన్నారు. డిప్యూటీ డీఈవో,డైట్ లెక్చ రర్స్, మండల విద్యాశాఖ అధికారులు, తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు . లోకల్ బాడీలు అనగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు పూర్తి కాగానే సర్వీస్ రూల్స్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. అదేవిధంగా త్రివేణి కన్వెన్షన్ హాల్ లో జరిగిన సూరేపల్లి స్వరూపారాణి ఉద్యోగ విరమణ అభి నందన సభకు హాజరై సన్మానించారు. ఈ సమా వేశంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లు మధుసూదన్ రావు ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్ , సభాధ్యక్షులు దేవరశెట్టి జనార్దన్, ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ , క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ బొల్లికొండ కోటయ్య , క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి శివశంకర్, పత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దండుగుల యల్లయ్య, సుంకర లింగమూర్తి, గంజి శంకర్, రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ మండల అధ్యక్షులు వల్లెం శంకర్ ప్రసాద్, షేక్ బషీర్, పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం



భానుపురి /సూర్యాపేట టౌన్

సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరము లాంటిదని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నివాసములో సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల 41మంది లబ్దిదారులకు మొత్తం రూ. 19,50,750/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి అవసరమైన కుటుంబానికి సకాలంలో సాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను” అని తెలిపారు. గత 28 నెలల కాలంలో ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గంలోని 208 మంది లబ్దిదారులకు రూ. 98,81,750/- విలువైన ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైందని పేర్కొన్నారు. ఇది ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కలిగిన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణ రెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న , మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లల రమేష్ నాయుడు, జ్యోతి కరుణాకర్ ,మేగ్య తండా సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్ , ముదిరెడ్డి ఎల్లరెడ్డి , యాట ఉపేందర్ ,మర్ల కరుణాకర్ రెడ్డి, కంచర్ల వేణు రెడ్డి ,దండ అర్విండ్ రెడ్డి ,ధరవత్ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు





భానుపురి /సూర్యాపేట టౌన్

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయుడు కల్లూరి నాగయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు తన సేవా కాలంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

**బాధ్యతలకు వీడ్కోలు.. సేవలు కొనసాగించాలి.....**

ఉద్యోగులకు పదవికి మాత్రమే విరమణ అని సమాజానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని సేవలను కొనసాగాలని సూర్యాపేట మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లక్ష్మి గార్డెన్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కల్లూరి నాగయ్య పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు, సన్మాన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాగయ్య తన ఉద్యోగ జీవితంలో నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మిట్టపల్లి రాదాకృష్ణ, పెట్లోళ్ల చంద్రశేఖర్, వేణుగోపాలస్వామి, శ్రీనివాస్ నాగయ్య కుటుంబ సభ్యులు లక్ష్మి నరసింహ ప్రసాద్, స్వప్న, నవీన్, ఆంజనేయులు లక్ష్మి, రాం మల్లు, అండాలు, పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం





భానుపురి/సూర్యాపేట టౌన్

విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీతో సేవలందించిన అధికారులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ మేక వెంకన్న ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, మేక వెంకన్న తన ఉద్యోగ జీవితమంతా అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ శాఖ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతలకే పరిమితమని, సమాజ సేవకు మాత్రం అంతం కాదన్నారు. అనంతరం మేక వెంకన్న ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతమళ్ల రమేష్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు చిలుముల సునీల్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగు నాయక్, పడిదల రవి, గడ్డం వెంకన్న, మద్దెబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో బలమైన శక్తిగా ఉన్న కాంగ్రెస్

భానుపురి /సూర్యాపేట టౌన్



మా తాత ముత్తాతల నుంచి నాన్న తో సహా నాలుగవతరమైన నేను కూడా కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ పటిష్టత కోసం ఎంత దూరమైనా వెళతానని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. ఇటీవల నూతనంగా నియామకమైన సూర్యా పేట పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, సూర్యా పేట మండల అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, చివేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ వీరన్న నాయక్, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షుడు ముసుగు రామచంద్రారెడ్డి, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు తుముల సురేష్ రావు లు ఏఐసీసీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా మాట్లా డారు. చిన్నచిన్న పొరపాట్ల వల్ల గత ఎన్నికల్లో అసెంబ్లీ సీటు కోల్పోవడం జరిగిందని తర్వాత జరిగిన ఎంపీ, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీ ఇచ్చామన్నారు. సూర్యాపేటలో మూడు రంగుల కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే మనందరి లక్ష్యమన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి మంత్రులు చెప్పినట్లుగా తులసివనంలో గంజాయి మొక్క ఉందని దాన్ని కూకటివేళ్లతో పెకిలించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సీనియర్ నాయకులు సమర్థవంతంగా పనిచేసే నాయకులతో కమిటీ మీ ముందుకు వచ్చిందని సామాజిక న్యాయం కోణంలో కూడా ఆలోచించి ఏ కమిటీని ఎన్నిక చేయడం జరిగిందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీ ఉందని వచ్చే ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో తాను ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమన్నారు. ప్రస్తుతం సర్ ప్రక్రియ ఎనిమ రేషన్ జరుగుతుందని నాయకులు కార్యకర్తలు వచ్చే నెల రోజులు పార్టీ ఏ ఆదేశించిన సమర్థవంతంగా పనిచేసే పూర్తి చేయాలన్నారు. పదవుల కోసం సీనియర్ నాయకులు కూడా పోటీ పడ్డారని పదవులు రాలేదని బాధపడవద్దని ఇంకా చాలా పదవులు ఉన్నాయని పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి

-24వ వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరం..

కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్..

భానుపురి /సూర్యాపేట టౌన్



ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమనే లక్ష్యంతో 24వ వార్డులో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ ఇంటి ఆవరణలో ఆదివారం లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా కంటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలకు దూరమవుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి వద్దకే తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.శిబిరంలో నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అవసరమైన వారికి మందులు అందించడంతో పాటు, శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి తదుపరి చికిత్స కోసం సూచనలు చేశారు. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, చక్రం బబ్లు, నాగయ్య,అశోక్,బబ్లు, సైదులు, బన్నీ,పండు, పిట్టల శ్రీనివాస్, ఎండి ఖదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వానకాలం వ్యవసాయ సాగుకు సన్నద్ధం కావాలి




-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

భానుపురి /యాదాద్రి భువనగిరి

రాష్ట్రంలో వానాకాలం వ్యవసాయ సాగుకు అధికార యంత్రంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తయ్యేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రంలోని 33 జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సున్నిత ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గత ఏడాదితో పోలిస్తే డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వ్యర్థాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వానాకాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారుల తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతోపాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు , రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించలన్నారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పరిశీలించా లన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక,సాత్విక్,జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యాధికారి బిక్షపతి , మిషన్ భగీరథ ఈ.ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

